# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**

**తేది : 13 ఏప్రిల్, 2020.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : పారిశుధ్య కార్మికుల జీతాల బకాయిలు వెంటనే చెల్లించమని కోరుతూ...**

**ఆర్యా!**

కరోనా మహమ్మారి ప్రమాదంలో ప్రాణాంతకంగా మారిన నేపథ్యంలో ప్రజా ఆరోగ్య పరిరక్షణ కోసం మునిసిపల్ కార్మికులు అలాగే గ్రామ పంచాయతీ కార్మికులు ప్రశంశించదగ్గ కృషి చేస్తున్నారు.

రాష్ట్రంలో 40 వేల మంది మున్సిపల్ కార్మికులు మరో 50 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులు ప్రజారోగ్యం పరిరక్షణ కోసం లాక్ డౌన్‌లో ప్రజలందరూ ఇళ్లకే పరిమితం అయిన సమయంలో అత్యవసర సేవలులో భాగంగా రేయింబవళ్ళు సేవలందిస్తున్నారు. పారిశుధ్య కార్మికుల సేవలను అధికారులు, ప్రభుత్వ పెద్దలు కొనియాడుతున్నారు. మంచిదే కానీ వారికి నెలల తరబడి బకాయి ఉన్న జీతాలు పెండింగ్ పెట్టి వారి కుటుంబాలను అవస్థల పాల్జేయడం సమంజసంగాదు. నెల్లూరు, ఏలూరు కర్నూలు, ఒంగోలు కార్పోరేషన్స్‌తో సహా రాష్ట్రంలోని 50కి పైగా మునిసిపాలిటీలలో రెండు నుండి నాలుగు నెలల జీతాలు బకాయిలు ఉన్నాయి విశాఖలో యూజీడీ కార్మికులకు మూడు నెలలు, విజయవాడలో డ్రైవర్లు, మెకానిక్‌లకు మూడు నెలలు, వేతనాల చెల్లింపు పెండింగులో వున్నాయి. ఈ విధంగా అన్ని జిల్లాలలోనూ జీతాలు పెండింగ్ లో ఉన్నాయి రాష్ట్రంలో వైయస్సార్‌సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రకటించిన నెలకు 6000 రూపాయలు హెల్త్ అలవెన్సు 39 మునిసిపాలిటీల్లో అరకొరగా చెల్లించారు. 71 మునిసిపాలిటీల్లో ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు.

గ్రామపంచాయతీ కార్మికులకు అన్ని జిల్లాలలోనూ మూడు నుండి 18 నెలలు జీతాలు పెండింగ్ లో ఉన్నాయి. వీరికి అసలు కనీస వేతనాలు గాని ఇతర భద్రత సౌకర్యాలు గానీ అమలు చేయడం లేదు. ఈ నిర్లక్ష్యం తగదు. మున్సిపల్ కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు పొగడ్తలు, సన్మానాలు కోరుకోవడం లేదు. వారికి చెల్లించాల్సిన జీతాలు చెల్లింపు, భద్రత కల్పించే సమస్యలు పరిష్కరించమని కోరుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని బకాయి వేతనాలు, ఇతర అలవెన్సులు వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి